www.aksharadarbar.com
సోమవారం 24, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :121 | పేజీలు : 04 | వెల : 05

28న వరంగల్ నగరానికి సీఎం

అభివృద్ధి పనులపై కలెక్టరేట్ లో సమీక్ష

ఈ నెల 28న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ మహానగరంలో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా అభివృద్ధి పనులపై హనుమకొండ కలెక్టరేట్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. కుడా పరిధిలో చేపట్టబోయే అండర్ డ్రైనేజీ పనులతో పాటు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వరంగల్ నగరంలోనే సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

—అక్షర దర్బార్, హనుమకొండ

కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

రాజకీయంగా కలకలం రేపుతున్న పరిణామాలు



- ఎమ్మెల్యే సంజయ్ చేరికపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తి
- రాజీనామా చేసే యోచనలో ఉన్నారని ప్రచారం
- జీవన్ రెడ్డితో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు
- ఇదే సమయంలో జీవన్ రెడ్డి లైన్ లోకి బీజేపీ నేతలు

రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఆరు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన ఎమ్మెల్యేల్లో కొందరు కారు దిగుతున్నారు. బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరుతున్నారు. ఇప్పటికే దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్ బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో తాజాగా ఆదివారం రాత్రి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కారు దిగి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇంటికి చేరుకుని ఆయన్ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ రెడ్డి వెంట ముఖ్యమంత్రి కార్యదర్శి వేం నరేందర్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరటం ఆ పార్టీలో కొంత కలకలం రేపింది. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ చేరిక పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. జగిత్యాల నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తనకు తెలియకుండానే జగిత్యాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పట్ల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రగిలిపోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోబోతారనేది ఆసక్తికర చర్చనీయాంశమైంది.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

04

భారీగా ఐపీఎస్‌ల బదిలీ

- ఒకేసారి 44 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి
- ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియా
- రోనాల్డ్ రోస్ కు జెన్ కో, ట్రాన్స్ కో బాధ్యతలు
- ఎక్సైజ్ ముఖ్య కార్యదర్శిగా రిజ్వీ
- విజిలెన్స్ కమిషనర్ గా ఏవీ రంగనాథ్
- ఐటీ ఉప కార్యదర్శిగా భవేశ్ మిశ్రా
- టూరిజం డైరెక్టర్ గా ఇలా త్రిపాఠి
- చేనేత, హస్తకళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్య

రాష్ట్రంలో మరోసారి భారీగా ఐఏఎస్ లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఒకేసారి 44 మంది ఐఏఎస్ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియాను నియమించగా, పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్కు అవకాశం కల్పించింది. సంజయ్ కుమార్ కు కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించింది. యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్ ను నియమించగా, చేనేత, హస్త కళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యను నియమించింది. హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్ క్రాఫ్ట్స్ ఎండీగా శైలజకు అదనపు బాధ్యతలు అప్పగించింది. అహ్మద్ నదీమ్ కు అటవీ, పర్యావరణ శాఖలతో పాటు టీపీటీఆర్ ఐడీజీగా అదనపు బాధ్యతలు ఇచ్చింది. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ ముఖ్య కార్యదర్శిగా రిజ్వీ, జీఏడీ ముఖ్య కార్యదర్శిగా సుదర్శన్ రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

– అక్షర దర్బార్, హైదరాబాద్

02

కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు!

- బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం?
- దానంపై సుప్రీంకోర్టుకు వెళ్లే అంశంపై న్యాయనిపుణులతో చర్చ
- 27న హైకోర్టులో దానం అనర్హతపై విచారణ

04



ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

- తొలి రోజు కేంద్ర మంత్రులను కలిసిన ముఖ్యమంత్రి
- మంత్రివర్గ విస్తరణతో పాటు పలు అంశాలపై అధిష్టానంతో చర్చించనున్న సీఎం

04

తగ్గేదేలే

- సమ్మెలోకి జూనియర్ డాక్టర్లు
- ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల విధుల బహిష్కరణ
- నిలిచిపోయిన ఓపీ సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డ్ డ్యూటీలు

03

బదిలీ అయిన అధికారులు

1. పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్
2. కార్మిక, ఉపాధి శిక్షణశాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్
3. యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్
4. చేనేత, హస్తకళల ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్య
హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా శైలజకు అదనపు బాధ్యతలు
5. అటవీ, పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శిగా అహ్మద్ నదీమ్
టీపీటీఆర్ఐ డీజీగా అహ్మద్ నదీమ్‌కు అదనపు బాధ్యతలు
6. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా సందీప్ సుల్తానియా
ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు,
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శిగా కొనసాగింపు
7. పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా గోపికి అదనపు బాధ్యతలు
8. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ ముఖ్యకార్యదర్శిగా రిజ్వీ
9. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి
10. హౌసింగ్, రిజిస్ట్రేషన్లు, స్టాంపులశాఖ ముఖ్యకార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రసాద్
11. స్పోర్ట్స్ అథారిటీ ఎండీగా సోనీ బాలాదేవి
12. రవాణాశాఖ కమిషనర్‌గా కె.ఇలంబరితి
13. విద్యుత్‌శాఖ కార్యదర్శిగా రొనాల్డ్ రోస్
జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా రొనాల్డ్ రోస్‌కు అదనపు బాధ్యతలు
14. జీహెచ్‌ఎంసీ, విజిలెన్స్, విపత్తు నిర్వహణ కమిషనర్‌గా రంగనాథ్
15. కళాశాల, సాంకేతిక విద్యాశాఖల కమిషనర్‌గా శ్రీదేవసేన
16. హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్
17. సెర్ప్ సీఈవోగా డి.దివ్య
ప్రజావాణి నోడల్ అధికారిగా దివ్యకు అదనపు బాధ్యతలు
18. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు
19. రోడ్లు, భవనాలశాఖ ప్రత్యేక కార్యదర్శిగా హరిచందన
20. పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీగా ఎన్.ప్రకాష్‌రెడ్డి
21. ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా అలగ్‌వర్షిణి
22. గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శిగా వి.పి.గౌతమ్
పురపాలక శాఖ డైరెక్టర్‌గా గౌతమ్‌కు అదనపు బాధ్యతలు
23. ఉపాధి, శిక్షణ శాఖల డైరెక్టర్‌గా కృష్ణ ఆదిత్యకు అదనపు బాధ్యతలు
24. జలమండలి ఎండీగా కె.అశోక్‌రెడ్డి
25. జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి
26. ఐటీ ఉపకార్యదర్శిగా భవేష్ మిశ్రా
27. కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శిగా జి.రవి
28. గ్రామీణాభివృద్ధి సీఈవోగా కె.నిఖిల
29. ఉద్యానవన డైరెక్టర్‌గా యాస్మిన్ బాషా
ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు
30. ప్రొటోకాల్ డైరెక్టర్‌గా ఎస్.వెంకట్రావు
31. వ్యవసాయ,సహకార సంయుక్త కార్యదర్శిగా జి.ఉదయ్‌కుమార్
32. మూసీ అభివృద్ధి జేఎండీగా గౌతమి
33. ఫిషరీస్ డైరెక్టర్‌గా ప్రియాంక
34. టూరిజం డైరెక్టర్‌గా ఇలా త్రిపాఠి
35. జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్‌గా స్నేహా శబరి
36. రాష్ట్ర ఆర్థికసంఘం ఎండీగా కాత్యాయని దేవి
37. పాఠశాల విద్యా డైరెక్టర్‌గా నర్సింహారెడ్డి
సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా నర్సింహారెడ్డికి అదనపు బాధ్యతలు
38. వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీగా సహదేవరావు
39. జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా హెచ్.కె. పాటిల్
40. జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా అపూర్వ్ చౌహాన్
41. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా అభిషేక్ అగస్త్య
42. భద్రాచలం ఐటీడీఏ పీవోగా రాహుల్
43. జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా ఉపేందర్‌రెడ్డి
44. టీజీ ఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నిఖిల్ చక్రవర్తి

భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

- ఒకేసారి 44 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- జీహెచ్‌ఎంసీ కమిషనర్ గా ఆమ్రపాలి
- ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియా
- రోనాల్డ్ రోస్ కు జెన్ కో, ట్రాన్స్ కో బాధ్యతలు
- ఎక్సైజ్ ముఖ్య కార్యదర్శిగా రిజ్వీ
- విజిలెన్స్ కమిషనర్ గా ఏవీ రంగనాథ్
- ఐటీ ఉప కార్యదర్శిగా భవేశ్ మిశ్రా
- టూరిజం డైరెక్టర్ గా ఇలా త్రిపాఠి
- చేనేత, హస్తకళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్య

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో మరోసారి భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఒకేసారి 44 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియాను నియమించగా, పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్కు అవకాశం కల్పించింది. సంజయ్ కుమార్‌కు కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించింది. యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్‌ను నియమించగా, చేనేత, హస్త కళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యను నియమించింది. హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా శైలజకు అదనపు బాధ్యతలు అప్పగించింది. అహ్మద్ నదీమ్ కు అటవీ, పర్యావరణ శాఖలతో పాటు టీపీటీఆర్ఐ డీజీగా అదనపు బాధ్యతలు ఇచ్చింది. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ ముఖ్య కార్యదర్శిగా రిజ్వీ, జీఏడీ ముఖ్య కార్యదర్శిగా సుదర్శన్ రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

- రోనాల్డ్ రోస్ కు జెన్ కో, ట్రాన్స్ కో

జ్యోతి బుద్ధప్రసాద్కు హౌసింగ్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ముఖ్య కార్యదర్శిగా అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఎండీగా సోనీ బాలాదేవిని నియమించింది. రవాణా శాఖ కమిషనర్‌గా కె.ఇలంబరితి కొనసాగనున్నారు.

విద్యుత్ శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్కు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. జీహెచ్‌ఎంసీ, విజిలెన్స్, విపత్తు నిర్వహణ కమిషనర్‌గా రంగనాథ్‌ను నియమించింది

- ఆమ్రపాలికి జీహెచ్‌ఎంసీ బాధ్యతలు

శ్రీదేవసేనను కళాశాల, సాంకేతిక విద్యాశాఖల కమిషనర్‌గా కొనసాగించింది. హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సీఈవోగా ఉన్న డి.దివ్యకు ప్రజావాణి నోడల్ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఆమ్రపాలికి జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. హరిచందనను రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

– టూరిజం ఎండీగా ప్రకాష్ రెడ్డి

ఎన్.ప్రకాష్‌రెడ్డి పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీగా నియమించింది. ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా అలగ్‌వర్షిణి, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్‌కు పురపాలక శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉపాధి, శిక్షణ శాఖల డైరెక్టర్‌గా కృష్ణా ఆదిత్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జలమండలి ఎండీగా కె.అశోక్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతిని నియమించారు.

- ఐటి ఉప కార్యదర్శిగా భవేష్ మిశ్రా

భూపాలపల్లి జిల్లా కలెక్టర్గా పనిచేసి ఇటీవల బదిలీ అయిన భవేష్ మిశ్రాను ఐటీ ఉపకార్యదర్శిగా నియమించగా, కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శిగా జి.రవికి బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తగ్గేదేలే..!

- సమ్మెలోకి జూనియర్ డాక్టర్లు
- ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల విధుల బహిష్కరణ
- నిలిచిపోయిన ఓపీ సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డ్ డ్యూటీలు
- తమ డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు తగ్గేది లేదన్న జూడాలు

అక్షర దర్బార్, హైదరాబాద్:రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు సోమవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. ఇందులో భాగంగా ఉస్మానియా మెడికల్ కాలేజీ సహా రాష్ట్రంలోని అన్ని ప్రధాన హాస్పిటల్స్ లో ధర్నా చేశారు. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల విధులను బహిష్కరించారు. దీంతో ఓపీ సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డ్ డ్యూటీలు నిలిచిపోయాయి. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కూడా జూనియర్ డాక్టర్లు ఎమర్జెన్సీ సర్వీసులను మినహా ఇతర సేవలను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు తగ్గేది లేదని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. దాదాపు 4 వేల మంది సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. స్టయిఫండ్ చెల్లింపులతోపాటు 8 డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరారు. గత నాలుగు రోజులుగా నిరసన తెలుపుతున్నప్పటికీ వైద్యశాఖ మంత్రి కానీ, ప్రభుత్వం కానీ పట్టించుకోలేదని జూడాలు వాపోయారు. ఈ నేపథ్యంలోనే నిరవధిక సమ్మెకు దిగినట్లు తెలిపారు.

- జూడాల డిమాండ్లు ఇవే..

- ప్రతి నెల 10వ తేదీలోగా స్టైపెండ్ జమచేసేలా గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలి.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. పోలీసులతో భద్రత కల్పించాలి.
- పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఎంబీబీఎస్ సీట్లలో 15 శాతం ఉమ్మడి కోటాను తెలంగాణ విద్యార్థులకే దక్కేలా ఉత్తర్వులు ఇవ్వాలి.
- కాకతీయ మెడికల్ కాలేజీ క్యాంపస్‌లో అంతర్గత రోడ్లు వేయాలి.
- సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెండ్లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం ఇవ్వాలి.
- ఉస్మానియాకు కొత్త భవనం నిర్మించాలి.
- పీజీ విద్యార్థుల హాస్టల్ భవనాలకు నిధులు విడుదల చేసి, పనులను ప్రారంభించాలి.
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి.
- వరంగల్ కేఎంసీలోని రహదారులను మరమ్మతులు చేయాలి.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం
24.06.2024

వరంగల్ లో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

బల్దియాలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్

మానుకోటలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

దరఖాస్తులను నిబద్ధతతో పరిష్కరించాలి

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి

అక్షర దర్బార్, వరంగల్ : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను నిబద్ధతతో పరిష్కరించాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను మానవతా దృక్పథంతో సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా మొత్తం (124) దరఖాస్తులు రాగా అందులో అత్యధికంగా జిల్లా రెవెన్యూ శాఖకు సంబంధించి–84, ఉపాధి శాఖ–10, మహానగర పాలక సంస్థ–04, షెడ్యూల్డు కులాల శాఖ–03, బీసీడీవో– 03, నీటి పారుదల శాఖ–02, జిల్లా పంచాయితీ శాఖ–02, వైద్య ఆరోగ్య శాఖ–02, జిల్లా వ్యవసాయ శాఖ–02, పోలీస్ శాఖ–03, మరియు ప్రాంతీయ సహకార సంస్థ, లీడ్ బ్యాంక్, పౌర సరఫరాల శాఖ,మార్కెటింగ్ శాఖ,నర్సంపేట మునిసిపాలిటీ, గిరిజన అభివృద్ధి, రోడ్లు మరియు భవనాల శాఖ, ఎంజిఎం, జిల్లా విద్యా శాఖ, డీఆర్డీవో లకు చెందినవి ఉన్నాయని. ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కరణ నిమిత్తం సిఫారసు చేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు చేరేవిధంగా జిల్లా అధికారులు చొరవ చూపాలని, ప్రజలనుండి వారం వారం స్వీకరించిన ధరకాస్తులలో పరిష్కరించేందుకు వీలుకానీ పక్షంలో దరఖాస్తుదారునకు అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ ప్రజావాణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను సూచించారు. కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీఓ కౌసల్యాదేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే పరిష్కరించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

ప్రతి సోమవారం ప్రజల సమస్యలపై ప్రజావాణీ గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు స్వీకరించిన వినతి పత్రాల్లో సానిటేషన్ విభాగం 340, ఇంజనీరింగ్ 272, ఎలక్ట్రికల్ 124, ప్రాపర్టీ టాక్స్ 151, డిఆర్ఎఫ్ 45, పెన్షన్ 06, హార్టికల్చర్ 157, కుడాకు సంబంధించి 22, సెప్టిక్ ట్యాంక్ 05, వివిధ పథకాల గురించి 58 మొత్తం 1180 గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్. ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, డిఎఫ్ఓ శంకర్‌లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, డిసిపి ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రీవెన్స్ లో 173 దరఖాస్తులు వివిధ సమస్యలపై వచ్చాయి. గ్రీవెన్స్ లో సీఈవో నర్మద, డీడబ్ల్యూవో వరలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై ఫిర్యాదు

అక్షర దర్బార్, మహదేవపూర్: కాళేశ్వరం మద్యం దుకాణాలపై కోల మహేష్ అనే వ్యక్తి ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ శర్మకు ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం లోని రెండు మద్యం దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని, మద్యం ప్రియులకు కావాలసిన బ్రాండ్లను అందుబాటులో ఉంచకుండా.. బెల్టు షాపులకు తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని పిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులకు పంట రుణాలు అందించాలి

ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబురావు

అక్షర దర్బార్, దుగ్గొండి : ఖరీఫ్ సీజన్ లో ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలని ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుటుంబ బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో రైతులకు పంట రుణాలు రైతు భరోసా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ రవి చంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలలు గడిచిన రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలు ఎరువుల కోసం షాపుల వద్ద బారులు తీరుతున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. బ్యాంకులు పంట రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరారు.

తహసీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన హనుమకొండ రఘు అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రఘు కుటుంబానికి గ్రామానికి చెందిన దాతలు, గ్రామస్తులు విరాళాలు సేకరించిన రూ.లక్ష అరవై నాలుగు వేలు సోమవారం గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో ఓడేటి తిరుపతి రెడ్డి, కాట్ల భద్రయ్య, ఆవుల నర్సింహారెడ్డి, రాస చేరాలు, బుసాని తిరుపతి, తుమ్మలపల్లి మహేందర్, యార శ్రీనివాస్, నల్ల పోశయ్య, ప్రతాప్ బాబు, కొమ్మాలు, సుధాకర్, రాజేశ్వరరావు, రామనాథం, రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

అనాథ పిల్లల విద్య కోసం అండగా ఉంటాం

అక్షర దర్బార్, మహాదేవపూర్ : తల్లిదండ్రులు లేని నిరుపేద అనాథ పిల్లల విద్య కోసం అండగా ఉంటామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని తల్లిదండ్రులు లేని నిరుపేద పిల్లల కోసం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచితంగా చదివించి వారి ఉన్నత భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకుంటామని, అలాగే వారికి అన్ని విద్యా వసతులు ఉచితంగా కల్పిస్తామని ఆయన వివరించారు. అలాంటి పిల్లలు ఎవరైనా ఉంటే వివరాలకు 9391075767, 8309369104 నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌తోనే రైతు రాజ్యం

మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు

అక్షర దర్బార్, కేసముద్రం : రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆపార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు దస్రు నాయక్ పాల్గొని మాట్లాడారు.. ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం.. రెండు లక్షల రుణమాఫీకి మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. రుణమాఫీతో రాష్ట్రంలో 46 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద ప్రజల కష్టాలను తీరుస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళి, మాజీ ఎంపీపీ కదిర సురేందర్, సీహెచ్ వసంతరావు, మాజీ సర్పంచ్ సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, ఎండీ అయుబ్ ఖాన్, తరాల సుధాకర్, అల్లం నిరంజన్, బాధావత్ సుమన్, ఎండీ నవాజ్, కుమారస్వామి, బనిశెట్టి వెంకటేష్, బోడ విక్కి, రాంచందర్, సుందర్ వెంకన్న, ప్రభు, ఎండీ నూరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అల్లం నాగేశ్వర రావు

దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని గీసుగొండ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పీసాల రాజు కోరారు. ఎన్నో ఏళ్లుగా ప్రజా సేవలో కొనసాగుతున్న దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



ఎమ్మెల్యే సంజయ్ కు కండువా కప్పి పార్టీలోకి స్వాగతిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ గూటికి
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- రాజకీయంగా కలకలం రేపుతున్న పరిణామాలు
- ఎమ్మెల్యే సంజయ్ చేరికపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తి
- రాజీనామా చేసే యోచనలో ఉన్నారని ప్రచారం
- జీవన్ రెడ్డితో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు
- ఇదే సమయంలో జీవన్ రెడ్డి లైన్ లోకి బీజేపీ నేతలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఆరు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన ఎమ్మెల్యేల్లో కొందరు కారు దిగుతున్నారు. బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరుతున్నారు. ఇప్పటికే దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్ బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో తాజాగా ఆదివారం రాత్రి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కారు దిగి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇంటికి చేరుకుని ఆయన్ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ రెడ్డి వెంట ముఖ్యమంత్రి కార్యదర్శి వేం నరేందర్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరటం ఆ పార్టీలో కొంత కలకలం రేపింది. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ చేరిక పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. జగిత్యాల నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తనకు తెలియకుండానే జగిత్యాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పట్ల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రగిలిపోతున్నట్లు సమాచారం. ఒక దశలో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలనే యోచనలో ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో మాట్లాడి ఆయనకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అయితే ప్రస్తుతం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాజకీయ భవితవ్యంపై చర్చ తెరపైకి వచ్చింది. ఒకవైపు కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నేతలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బుజ్జగించి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగే విధంగా ప్రయత్నాలు చేస్తుండగా, మరోవైపు బీజేపీ నేతలు జీవన్ రెడ్డిని తమ పార్టీలోకి చేర్చుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బీజేపీలోని రాష్ట్రస్థాయి కీలక నేతలు సోమవారం జీవన్ రెడ్డికి ఫోన్ ద్వారా టచ్ లోకి వెళ్లినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోబోతారనేది ఆసక్తికర చర్చనీయాంశమైంది.

ప్రారంభమైన
లోక్ సభ సమావేశాలు

- ప్రధాని మోడీ ఎంపీగా ప్రమాణం
- తెలుగులో కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు ప్రమాణ స్వీకారం

అక్షర దర్బార్ , ఢిల్లీ: 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సభ్యులతో ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రమాణం స్వీకారం చేయిస్తున్నారు. తొలుత ప్రధాని మోదీ వారణాసి ఎంపీగా ప్రమాణం చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేశారు. మిగిలిన వారు మంగళవారం ప్రమాణ స్వీకారం చేస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం మొదలవుతుంది. ఈ నెల 26న స్పీకర్ ఎన్నిక, 27న రాజ్యసభ సమావేశాలు కూడా ప్రారంభమవుతాయి. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు. ఇక సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ నుంచి కూడా విజయం సాధించిన విషయం తెలిసిందే. దాంతో ఆయన వయనాడ్ సీటును వదులుకొని రాయ్‌బరేలి ఎంపీగా కొనసాగేందుకు నిర్ణయించుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు!

- దానంపై సుప్రీంకోర్టుకు వెళ్లే అంశంపై న్యాయనిపుణులతో బీఆర్ఎస్ చర్చ
- 27న హైకోర్టులో దానం అనర్హత అంశంపై విచారణ

అక్షర దర్బార్, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత విషయమై సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ దాదాపు నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టిక్కెట్‌పై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు ఆ తర్వాత అధికార పార్టీలో చేరారు. ప్రజాతీర్పుకు వ్యతిరేకంగా వారు కాంగ్రెస్‌లో చేరుతున్నారని... అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని బీఆర్ఎస్ భావించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మూడు నెలల క్రితం కాంగ్రెస్‌లో చేరగా, ఆయనపై సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయనిపుణులతో చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం... పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి. ఈ నెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ ఉంది. ఆ రోజున దానంపై అనర్హత వేటు పడకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆర్ఎస్ దాదాపు నిర్ణయించింది. దానంతో పాటు పార్టీ మారిన ఇతర ఎమ్మెల్యేలపై కూడా ఒకేసారి వెళ్లాలని నిర్ణయించింది.

మార్కెట్ లో పేరుకపోయిన సమస్యలు

- ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల నిరసన
- పరిష్కారానికి కృషి చేస్తామన్న జేడీఎం మల్లేశం

అక్షర దర్బార్, ఏనుమాముల: వరంగల్ ఏనుమాముల లోని వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని మార్కెటింగ్‌శాఖ జేడీఎం మల్లేషం అన్నారు. సోమవారం మార్కెట్ కార్యాలయంలో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అధ్యక్షతన వ్యాపారులు, మార్కెట్ అధికారులతో సమావేశం జరిగింది. ఈసమావేశంలో పలు సమస్యలను చాంబర్ ప్రతినిధులు లేవనెత్తారు. మార్కెట్ కమిటీలోని అన్ని యార్డులలో క్లీనింగ్ సరిగా లేక మిర్చి, దుబ్బ, దూళి గాలిలో ఎగిరి హమాలి కార్మిక సోదరులకు మరియు వ్యాపారులకు పలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని యార్డులను రోజువారిగా పరిశుభ్రపరచడానికి మ్యానువల్ క్లీనింగ్ కు బదులు మిషనరీతో క్లీనింగ్ చేయాలని కోరారు. మార్కెట్ అవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్పందించిన మార్కెటింగ్ అధికారులు మాట్లాడుతూ సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జెడీఎం మల్లేషం, డీఎంవో ప్రసాదరావు, ఉన్నత శ్రేణి కార్యదర్శి జి.రెడ్డి, చాంబర్ ప్రతినిధులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, వేద ప్రకాశ్, చింతలపల్లి వీరారావు, ఎన్‌రెడ్డి లింగారెడ్డి, కటకం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

- తొలి రోజు కేంద్ర మంత్రులను కలిసిన ముఖ్యమంత్రి
- మంత్రివర్గ విస్తరణతో పాటు పలు అంశాలపై అధిష్టానంతో చర్చించనున్న సీఎం

అక్షర దర్బార్, ఢిల్లీ: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. తెలంగాణ ఎంపీలతో కలిసి సోమవారం ఢిల్లీలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్తో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మాట్లాడారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన రెండు రోజుల పాటు సాగనుంది. సోమ, మంగళవారాల్లో ఆయన ఢిల్లీలోనే ఉండనున్నారు. ఈ పర్యటనలో ఆయన పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కావడంతో పాటు పార్టీకి సంబంధించిన పలు విషయాల్లో హైకమాండ్‌తోనూ సమావేశం కానున్నారు. రైతులకు రూ.2 లక్షల వరకూ పంటరుణాలు మాఫీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం తెలిపింది. దీనికి అవసరమైన రూ.31 వేల కోట్లను రుణాలుగా సేకరించేందుకు ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో లేదా ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రాజ్ నాథ్ సింగ్ కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సీఎం

- మంత్రివర్గ విస్తరణపై...

ఈ క్రమంలోనే రాష్ట్రంలో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్ చర్చలు జరపనున్నట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణ జులై మొదటి వారంలో ఉండవచ్చని కాంగ్రెస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి పదవులు ఎవరెవరికి కేటాయించాలన్న విషయంలో హైకమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు జరపనున్నారు. ముఖ్యమంత్రి పదవితో పాటు రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ పదవీకాలం మూడేళ్లు. ఇది ఈ నెల 27వ తేదీతో పూర్తవుతున్న నేపథ్యంలో, ఈ అంశంపైనా ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్ర నేత రాహుల్ గాంధీలతో ఆయన చర్చించనున్నారని సమాచారం. ఇప్పటికే పీసీసీ పదవి రేసులోనూ పలువురు కీలక నేతలు ఉన్నారు.